01ATP06_01ATP06.qxd 06-06-2023 PM 11:11 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 07 జూన్ 2023 పేజీలు : 04

# అంగరంగవైభవంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

ఎమ్మెల్యేకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతపురంనగరంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద వేడుకలు జరిగాయి. నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రకాష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పూలబొకేలు, పూలహారాలతో ఎమ్మెల్యేని ముంచెత్తారు. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలానరసింహయ్య తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**ఎమ్మెల్యే దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు :** ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి జన్మదినంతోపాటు ఇదే రోజు ఆయన పెళ్లిరోజు కావడంతో ఎమ్మెల్యే దంపతులకు పలువురు పెళ్లిరోజు శుభాకాక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కేక్ కట్ చేశారు.

# చంద్రన్న బాటలో అక్రమాలను నిగ్గు తేల్చండి

- ఎమ్మెల్యే అనంత
- ఇళ్ల నిర్మాణాలలో పేదలందరికీ అవకాశం కల్పించండి : ఎంపి రంగయ్య
- తాగునీటి కోసం భూ గర్భ జలాల కోసం ఆధార పడాలా : విప్‌కాపు
- వాడి వేడిగా సాగిన దిశ సమావేశం

**అనంతపురం సిటీ, జూన్ 6 ప్రభాతవార్త**

గత టిడిపి పాలనలో చంద్రన్న బాట పేరిత పెద్ద ఎత్తున ఉపాధిహామీ నిధులను టిడిపి నేతలు దోచుకుతిన్నారని నాలుగేళ్లుగడిచినా నాటి అక్రమాలపై నివేదికలు కూడా బయటి పెట్టలేరా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అధికారులను నిలదీశారు. జిల్లా పరిషత్ డిపిఆర్‌సి సమావేశ మందిరంలో మంగళవారం డిస్ట్రిక్ట్ మేనేజ్‌మెంట్ కోఆర్డినేటింగ్ మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశాన్ని కమిటీ చైర్మన్, ఎంపి తలారి రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమి, రాయదుర్గం, అనంతపురం ఎమ్మెల్యేలు కాపు రామచంద్రారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిశ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎంపి తలారి రంగయ్య అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్వహిస్తున్న పథకాలగురించి చర్చించారు. ప్రధానంగా 11 అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పనులపై జరిగిన సమీక్షలో గత టీడీపీ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై అధికారుల తీరును ప్రజా ప్రతినిధులు తప్పు బట్టారు. గతంలో జిల్లాలోని కరువు నివారణ కోసం కూలీల పనుల కల్పన కోసం విడుదలైన నిధులను ఇష్టారాజ్యంగా టీడీపీ నేతలు దోచుకున్నారని, వాటి బిల్లులను అక్రమాలపై విచారణ జరిపే వరకు పెండింగ్‌లో పెట్టగా కోర్టు ఆదేశాల పేరిట నిధులను కూడా డ్రా చేసుకున్నారని ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ప్రతి సమావేవంలోనూ ఇదే అంశంపై చర్చ జరుగుతున్నా ఎందుకు విచారణ నివేదికలోని వాస్తవాలు బయటపెట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. అదే విధంగా హౌసింగ్‌పై జరిగిన చర్చలో సైతం అర్హులందరికీ ఇంటిపట్టాలు ఇవ్వాల్సిందేనని ఎంపి తలారి రంగయ్యతోపాటు ప్రజా ప్రతినిధులు, అధికారులకు సూచించారు. తాగునీటికి సంబంధించిన అంశంలో 2023 సంవత్సరంలో కూడా ఇప్పటికీ అనేక గ్రామల్లో భూ గర్భ జలాలపైనే తాగునీటికి ఆధారపడాల్సిన పరిస్థితి ఉందని ప్రత్యేకస్కీమ్‌ల ద్వారా తాగునీటిని అందించే దిశగా అధికారులు ఎందుకు దృష్టి సారిచడం లేదని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. వ్యవసాయం, విద్య, వైద్యంలో స్థానికప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాక లెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా హక్కు చట్టాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేయాల్సిందేనని, అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలు జిల్లా శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రంగయ్య

సమస్యలను ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే అనంత

# సిఎం జగన్‌ను కలిసిన ఎంఎల్‌సి

## - ఇన్‌చార్జ్..యథాతథ స్థితి

**హిందూపురం, జూన్ 6 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం సాయంత్రం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో హిందూపురంకు చెందిన ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్, సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, చిలమత్తూరు మండల నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి కలిశారు. కొద్ది రోజుల నుండి హిందూపురం నియోజకవర్గంలో పార్టీ ఇన్‌చార్జ్ పదవి మార్పు జరుగుతుందా లేదా అన్న అంశంపై జోరుగా ప్రచారం జరుగుతున్న క్రమంలో సిఎం కార్యాలయం నుండి ఎంఎల్‌సికి పిలుపు వచ్చింది. సిఎం అపాయింట్‌మెంట్‌ను ఇక్బాల్ కోరుతున్న క్రమంలో పిలుపు రావడంతో ఆయనతో పాటు మద్దతు ఇస్తున్న వారు కూడా విజయవాడకు వెళ్లారు. కాగా సిఎంను కలిసిన సందర్భంలో హిందూపురంకు నూతన ఇన్‌చార్జ్ అంశంపై చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనను పునఃసమీక్ష చేయాలని సిఎంను స్థానిక నాయకులు కోరినట్లు తెలిసింది. అంతేకాకుండా ఇన్‌చార్జ్ పదవికి ప్రచారంలో వున్న వ్యక్తికి సంబంధించి వ్యతిరేక అంశాలను ముఖ్యమంత్రికి వారు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఏది ఏమైనా ఇన్‌చార్జ్ పదవి విషయంలో యథాతథస్థితి కొనసాగనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. కొన్ని రోజులుగా వైసిపిలో నెలకొన్న హైటెన్షన్ రాజకీయాలకు తాత్కాలికంగా తెరపడినట్లు తెలిసింది.



సిఎంను కలిసిన ఎంఎల్‌సి, వేణు

# భవిష్యత్తు తరాలకు మంచి చేయాలన్నదే సీఎం జగన్ సంకల్పం

**- నేషనల్ హైవే నుంచి స్టేట్ హైవేకి మార్చి నప్పుడు ఎందుకు టీడీపీ నేతలు స్పందించ లేదు**

**- మా హయాంలో ప్రారంభించిన పనులను మేమే పూర్తి చేస్తున్నాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

మహిళతో సమస్యల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత , లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జూన్ 6 ప్రభాతవార్త**

భవిష్యత్తు తరాలకు మేలు చేయాలన్న విజన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 5వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ జయలలితతో కలిసి మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయాసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ సంక్షేమ అభివృద్ధి పాలనను కొనసాగిస్తున్నారనాఱు. కరోనా వంటి విపత్తు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా గడప వద్దకే పరిపాలనను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని ప్రతిపక్ష టీడీపీనేతలు ప్రజా ధనాన్ని ప్రజలకు పంపిణీ చేస్తే రాష్ట్రం దివాలా తీసి శ్రీలంకగా మారుతుందని గతంలో విమర్శించారన్నారు.

అయితే మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఉన్నాయని, చంద్రబాబు వాటిని అమలు చేస్తే రాష్ట్రం శ్రీలంకగా మారదా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అదే విధంగా అనంత పురం అర్బన్ నియోజకవర్గంలో సైతం తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుంటే టీడీపీ అవాస్తవాలు ప్రచారంచేస్తోందని విమర్శించారు. అనంతపురం నగరం లో తాము ప్రారంభించి పూర్తి చేస్తున్న ఫోర్‌లైన్ రోడ్డు గతంలోనే తాను 2014లో కేంద్ర మంత్రిని కలిసి కోరానని ప్రభాకర్ చౌదరి ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదమన్నారు. 2014లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం ఇస్తే 2015లో నేషనల్ హైవేగా ఉన్న రోడ్డు ఎందుకు స్టేట్ హైవేగా మార్చారని, దానిని ఎందుకు టీడీపీ నేతలు అడ్డుకోలేక పోయారని ప్రశ్నిం చారు. కేవలం ఔటర్ రింగ్‌రోడ్డుకు వినతిపత్రం ఇచ్చి ఇప్పుడు తన హయా ంలోనే పనుల కోసం కోరానని టీడీపీ నేతలు చెబుతున్న మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కమిటిమె ంట్‌తో తాము కేంద్రం వద్దకు వెళ్లిరో డ్డుమంజూరు చేయించి పనులు ప్రారంభించడమే కాకుండా తమ హయా ంలోనే పూర్తి చేశామని, స్పష్టం చేశారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలానరసింహ య్య మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడుకి, పవన్‌కళ్యాణ్‌లు జెండా, అజెండాలు లేకుండాపని చేస్తున్నానని, ఎద్దేవా చేశారు. పవన్‌కళ్యాణ్ స్టీరింగ్ చంద్రబాబునాయుడు చేతుల్లో ఉందని విమర్శించారు. కనీసం పార్టీ గుర్తు కూడా లేని జనసేన గురించి తమ పార్టీ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై రాష్ట్రంలో ప్రజలందరికీ విశ్వసనీయత ఉందని 2024 ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని స్థానాల్లో వైసీపీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా అర్బన్ నియోజకవర్గంలో సైతం ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధితో రానున్న ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీతో విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, పక్పోర్డుచైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీనివాసులు, గోవిందు, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, నాయకులు పెన్నోబిలేసు, కుళ్లాయిస్వామి, పవన్, రాధాకృష్ణ, మహిళా నేతలు సుజాత, రాధయాదవ్, భారతి, కార్పోరే టర్లు లీలావతి, సుజాత, బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో నా గెలుపును ఎవరూ ఆపలేరు

**- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి - తెదేపా నుండి వైకాపాలోకి 150 మంది చేరిక**

**పుట్టపర్తి,జూన్ 06, ప్రభాతవార్త**

పుట్టపర్తినియోజకవర్గంలో తన గెలుపును ఎవరూ ఆపలేరని, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీనుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి 150 మంది చేరడంతో ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పుట్పుటర్తి రూరల్ మండల పరిదిలోని అటవీ గ్రామాలైన గంగిరెడ్డి పల్లి, సాతార్లపల్లి, దిగువ చెర్లోపల్లి గ్రామాలకు చెందిన సుమారు 150 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ వీడడం తెదేపాకు కోలుకోలేని దెబ్బగా వారు స్పష్టం చేశారు. దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసినా తమకు తగినన్యాయం జరగలేదని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైసిపిలో చేరినట్లు తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లోజగన్‌ను సిఎం చేసుకోవడం శ్రీధర్ రెడ్డిని ఎమ్మెల్యే చేసుకునేందకు అహర్నిశలు కృషిచేస్తామని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మోసపూరిత వాగ్దానాలతో చంద్రబాబు నాయుడు, జిమ్మిక్కులతో పల్లె రఘునాథ్ రెడ్డి ఎన్నోరోజులు ప్రజలను మోసం చేయలేరన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారని, ఆయన అడుగు జాడల్లో దివంగత వైఎస్ఆర్ స్ఫూర్తితో పుట్టపర్తి నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని, త్రి ఇంటికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నామన్నారు. భావితరాలకు ఈ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు తాను అహోరహం శ్రమిస్తున్నట్లు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి భారీ మెజారిటీతో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తిరూరల్ కన్వీనర్ నర్సారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో తెదేపా నుండి వైకాపాలోకి చేరుతున్న దృశ్యం

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**-కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి**

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నంబులపూలకుంట, జూన్ 6, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని బలిజపల్లి సచివాలయం పరిధిలోని పెడబల్లి, గొల్లపల్లి, నాగంవారిపల్లి, నల్లగుంట్లపల్లి తండా, యల్లంపల్లి నందు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆధ్వర్యంలో 171వ రోజు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి పూలమాలలతో, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డులో గల సమస్యలను తెలుసుకొని అక్కడే గల ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కరించదగ్గ సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించి సత్వరమే పరిష్కారం కాని సమస్యలను పైఅధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆదేశించారు. ఈ క్రమంలో సిమెంట్ రోడ్డులు వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అవసరమైన చోట సిమెంట్ రోడ్లు వేయుటకు ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అసైన్మెంట్ కమిటీ ద్వారా అనుభవంతో ఉన్నవారికి పట్టాలి ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా సంబంధిత రెవెన్యూ అధికారితో మాట్లాడి అర్హత కలిగిన వారికి అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు ఇచ్చేవిధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధ్యుత్ స్థంబాలు అదనంగా కావాలని ఎమ్మెల్యేకు తెలపగా సంబంధిత విధ్యుత్ ఇంజనీర్‌తో మాట్లాడి అదనపు స్థంభాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బలిజపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను మిగతా 4 లో

# గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించండి

**- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

జగనన్న కాలనీల్లో అధికారులతో వివరాలను ఆరాతీస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 06, ప్రభాతవార్త ప్రతినిధి:**

నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు ఇథకం క్రింద ఇంటిస్థలం,గృహాలు మంజూరైన లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేసేలా అవగాహన కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం బుక్కపట్నం (కెజిబివి) పాఠశాల వద్ద ఉన్న బుచ్చయ్యగారిపల్లి వద్ద హౌసింగ్‌లేఔట్‌ను కలెక్టర్‌ఆర్‌డిఓ భాగ్యరేఖ, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌చంద్రమౌళి రెడ్డిలతోపాటు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహ నిర్మాణాలపై అధికారులతో ఆరా తీయగా, 72 గృహాలు మంజూరుకాగా, 16 గృహాలు పూర్తయ్యాయని, 9గృహాలు పెండింగ్‌లో న్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, బేస్మెంట్, బిలో బేస్‌మెంట్, ఆర్ఎల్, ఆర్‌సి స్థాయిలలో ఉన్న గృహ నిర్మాణాలను ఆరా తీసి, ఇంకా ప్రారంభం కాని వాటిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వారంలోగా నిర్మాణాలు చేపట్టకపోతే మంజూరైన ఇంటి స్థలాలను రద్దు చేయాలని, వాటిని అర్హులైన మరొకరికి కేటాయించాలని సూచించారు. ఇళ్ళ నిర్మాణానికి లబ్ధిదారులు ఎందుకు ముందుకు రావడం లేదో కారణాలు తెలుసుకోవాలని, వెంటనే ఇళ్ళ నిర్మాణాలు నిర్మించుకోలేని వారి జాబితాలను తయారు చేసి, వారి నుండి లిఖిత పూర్వకంగా ఎందుకు ఇంటిని నిర్మించుకోలేకపోతున్నారో ప్రత్యేక లేఖరూపంలో తీసుకోవాలని సూచించారు. అలాగే ఇల్లు నిర్మించుకునేందుకు వారు ముందుకు వస్తే వారికి ఆ స్థలాలు ఇవ్వాలని, జగనన్న కాలనీల్లో మౌళిక సదుపాయాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.

02ATP27_02ATP27.qxd 06-06-2023 PM 10:52 Page 1



## పిల్లలకు అదనపు పౌష్టికాహారమే కీలకం

-చిన్నపిల్లల అనుబంధ ఆహారదినోత్సవం

జ్యోతిప్రజ్వలన చేస్తున్న డాక్టర్లు కేశవులు, రమణ

**హిందూపురం టౌన్, జూన్ 6 ప్రభాతవార్త :** బిడ్డకు ఆరు మాసాలు పూర్తయ్యాక తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారం అందిస్తే ఎదుగుదల బాగా వుంటుందని ప్రభుత్వాసుపత్రి రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ కేశవులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఐఎన్ఎ హాల్‌లో చిన్నపిల్లల అనుబంధ ఆహార దినోత్సవాన్ని నిర్వహించారు. అవగాహన ర్యాలీ తదుపరి జరిగిన కార్యక్రమాన్ని డాక్టర్లు కేశవులు, బి.వెంకటరమణ జ్యోతిప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ రెడ్డి రమణమ్మ, జిల్లా వైద్యఆరోగ్యశాఖ కృష్ణ, ఐఎపి జిల్లా కార్యదర్శి రామచంద్రరావు మాట్లాడారు. ప్రతి తల్లి తమ బిడ్డ ఎదుగుదలను గమనించి అదనపు ఆహారాన్ని అందించాల్సి వుంటుందని, త్వరగా జీర్ణమయ్యేలా మెత్తగా వున్న ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సిబ్బంది, ఆశా, వైద్యసిబ్బందికి లఘుచిత్రాలు ప్రదర్శించి అవగాహన కల్పించారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- సిపిఎం ఫిరంగి ప్రవీణ్‌కుమార్

**చిలమత్తూరు, జూన్ 6 ప్రభాతవార్త :** పెండింగ్‌లో వున్న గత 4 వారాల బిల్లులు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కొడికొండ పంచాయతీలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత 4 వారాల బిల్లులు పెండింగ్‌లో వున్నట్లు కూలీలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. కూలీ రేట్లు చాలా తక్కువగా పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కొడికొండ ప్రాంతంలో చేస్తున్న తమకు కనీస రక్షణ లేదన్నారు. కష్టం చేస్తున్నా ప్రతిఫలం మాత్రం నామమాత్రంగా వుందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి పరిస్థితులే జిల్లా వ్యాప్తంగా కనిపిస్తున్నాయన్నారు. కనీస ప్రథమ చికిత్స బాక్సులు కూడా పని ప్రదేశాల్లో కనిపించడంలేదన్నారు. ఇక వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎంపి, సిఐటియు, కార్మి సంఘం సౌజన్యంతో పని ప్రదేశాల్లో ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు సన్నందం అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్ర, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం రూ.కోటి ఇవ్వాల్సిందే

**చిలమత్తూరు, జూన్ 6 ప్రభాతవార్త :** గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారికి భూములు కోల్పోతున్న తమకు నష్టపరిహారం కోటి రూపాయలు చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కోడూరుతోపు గ్రామ సచివాలయం వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవేకు భూమిని కోల్పోయిన రైతులతో పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ గ్రామసభను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వైపు నుండి భూమి ప్రస్తుత రిజిస్ట్రేషన్ ధర మేరకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరానికి మేజర్‌గా 34 లక్షల వరకు చెల్లించేందుకు అవకాశం వుంటుందని చెప్పగా రైతులు సుముఖత చూపలేదు. కోటి రూపాయలకు పైన ఇవ్వాలని కోరారు. గతంలో సెల్ల పేరుతో రైతులు భూములు కోల్పోయారు. ఈ తరుణం వున్న అరకొర భూమి చేజారితే తాము ఎలా బతకాలని తమ బ్రతుకుకు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం బావిస్తే ఎకరం కోటి అయితేనే న్యాయం అవుతుందన్నారు. రైతుల అభిప్రాయాన్ని ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళతామని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, సర్పంచు మురళీ, విఆర్ఒ రాజేష్, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ బీమా తక్షణసాయం 10వేలు అందించిన కన్వినర్ బసవరాజు


సాయం అందిస్తున్న దృశ్యం

**బ్రహ్మన ముద్రం జూన్ 06 ప్రభాత వార్త, :** మండలంలోని వేపులపర్తి గ్రామానికి చెందిన రమేష్ అనేవ్యక్తి అనారోగ్యంతో మరణించిన రమేష్ కుటుంబ సభ్యులకు వైయస్ఆర్ బీమా తక్షణసాయంకింద 10వేల రుపాయలు కన్వినర్ బసవరాజు, పంఛాయితీ కార్యదర్శి సత్యమ్మ, మంజునాథ, పోలేపల్లి లోకేష్, శరణప్ప, ఈశ్వర్, మల్లికార్జున తదితరులు ఆర్థికసాయం అందించారు.

## శ్రీశ్రీ ఎరితాత ఆరోధనోత్సవాలు

శ్రీశ్రీ ఎరితాత విగ్రహ శేష తలంప అలంకరణ దృశ్యం

**బెలుగుప్ప, జూన్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఘనంగా శ్రీశ్రీ అవధూత ఎరిస్వామి ఆరాధనోత్సవాలు మండల ప్రజలు నిర్వహించారు. మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బిల్వార్చన, పల్లకిసేవ, స్వామివారి వేషతలంప అలంకారణతో శ్రీశ్రీ ఎరిస్వామి తాతని పవిత్ర దర్శనాలతో అర్చకులు నిర్వహించారు. అందులోభాగంగా శ్రీశ్రీఎరితాత రథోత్సవాన్ని ప్రత్యేక అలంకరణతో పుర వీధుల గుండా రథోత్సవాన్ని ప్రజలు లాగుతూ ఎరితాత దేవాలయం వద్దరథోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు పూజారులు అందించారు. ఈ కార్యక్రమంలోదేవాలయానికి సంబంధించిన భజన మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జన్‌భాగీదారి కార్యక్రమంపై అవగాహన

జన్‌భాగీదారిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

**కొత్తచెరువు, జూన్ 06, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు జి-20 జన్‌భాగీదారి కార్యక్రమంపై మంగళవారం పుట్టపర్తి పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో సమగ్రశిక్ష అధికారులు అవగాహన కల్పించారు. ఈ నెల 16వ తేది నుండి జరగనున్న జన్‌భాగిధారి కార్యక్రమంపై సమగ్రశిక్ష అసిస్టెంట్ ఎఎంఓలు మహిధర్ రెడ్డి, అబ్దుల్ మాలిక్‌లు ప్రజలకు అవగాహన కల్పిస్తూ పాఠశాలల యందు తల్లిదండ్రులు, పిల్లలను భాగస్వాములనుచేస్తూ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత పాఠశాలల్లో తప్పని సరిగా నిర్వహించాలని సూచించారు.

## ఇన్‌చార్జ్ డిఇఓగా రంగస్వామి

**కొత్తచెరువు, జూన్ 06, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డిఇఓగా పెనుకొండ డిప్యూటీ డిఇఓగా పనిచేస్తున్న రంగస్వామినినియమిస్తూ జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ డిఇఓగా పని చేస్తున్న యు.మీనాక్షి ఇటీవల రామగిరి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం పాఠకులకు విధితమే. దీంతో ఆమె ఆసుపత్రికి చికిత్స పొందుతుండగా, ఈ నెల 30వ తేది వరకు సెలవు తీసుకున్నారు. దీంతో రంగస్వామిని ఇన్‌చార్జ్ డిఇఓగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

చెక్‌ను అందజేస్తున్న దృశ్యం

**కంబదూరు, జూన్ 6, ప్రభాతవార్త :** మండలంలో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల రూపాయల చెక్‌ను అబ్ధిదారులైన రాళ్ళపల్లి ఎరుకల వారాధమ్మ, తిమ్మసముద్రం వన్నూరప్పకు రాళ్ళఅనంతపురం వైసీపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమర్, వైస్ సర్పంచ్ సమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆదెప్ప, తలారీ రాజన్న, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

మొక్కలు నాటుతున్న దృశ్యం

**కంబదూరు, జూన్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రం జోగిల కాలనీలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా ఎస్ఐ రాజేష్ హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను నరకడం మాని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ నారాయణస్వామి, సీఓ భాగ్య నంద స్వామి, విజయ్ కుమార్, జోగి హానోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి స్థానానికి అవకాశం కల్పించండి

- తెదేపా బిసి సాధికార రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్రను కోరిన సామకోటి

**పుట్టపర్తిరూరల్, జూన్ 06, ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లాలో హిందూపురం ఎంపి స్థానానికి బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు ఒక అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సాధికార అధ్యక్షులు కొల్లు రవీంద్రను కోరినట్లు జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరి కేంద్ర తెదేపా కార్యాలయం నందు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని సత్కరించడంతో పాటు తన బయో డేటాను అందజేయడం జరిగిందన్నారు. 20 సంవత్సరలా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తనకు అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో ఉన్నారని, గతంలో 2014లోకాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ కేటాయించినప్పటికీ, రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రజాదరణ కరువైందన్నారు. 2019 నుండి ఇప్పటి వరకు హిందూపురం పార్లమెంట్ పరిధిలో అన్ని గ్రామాలకు తిరుగతూ, భగవాన్ శ్రీసత్యసాయి బాబా ఆశీస్సులతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంజరిగిందని, బిసి సామాజిక వర్గంలో తనకు మంచి గుర్తింపు ఉందని, గతంలో పెనుకొండ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా, బిసిసెల్ ఉపాధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు నిర్వర్తించినట్లు వివరించనన్నారు. తెదేపా హిందూపురం కార్యదర్శిగా తనను ఎంపిక చేశారని, ముఖ్యంగా పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం, అమడగూరు, నల్లమాడ, ఓడిసి మండలాల్లో తనకు మంచి పట్టు ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పోరేషన్‌కన్వీనర్ గంగుల కుంట రమణ, తెదేపా సోషల్ మీడియా నాయకులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన విద్యార్థులు

మొక్కలు నాటుతున్న విద్యార్థులు దృశ్యం

**కొత్తచెరువు, జూన్ 06, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తచెరువులోని శాఖా గ్రంథాలయం నందు గత 30 రోజులుగా కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్‌లో భాగంగా మంగళవారం గ్రంథాలయం ఆవరణం నందు విద్యార్థులచే మొక్కలు నాటించారు. గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో ఈ క్యాంప్‌కు హాజరైన విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. ఈ సందర్భగా పర్యావరణం యొక్క ప్రాముఖ్యతను, జీవ, జంతు, జాలాలకు చెట్ల యొక్క ఉపయోగాలను, పచ్చదం ఆవశ్యకలను వివరించారు. నేటి ఆధునిక యుగంలో పర్యావరణనానికి హాని కలిగించే భౌతిక, రసాయన, జీవ సంబంధమైన పదార్థాల సాంద్రత పెరగడం వల్ల పర్యావరణంలో అసమతుల్యత పెరిగి కాలుష్యం సంభవిస్తున్న తీరును విద్యార్థులకు వివరించారు. ఈ కార్యకమ్రంలో పాఠకులు మహమ్మద్, ప్రభాకర్, కిష్టప్ప, రామాచారి, సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేబీఎన్ మెడికల్ షాప్ లైసెన్సు తాత్కాలికంగా రద్దు..!

- తనిఖీలో ఫార్మసిస్టు, షెడ్యుల్-హెచ్ రిజిస్టర్ లేకపోవడంతో చర్యలు

మూతబడిన కేబీఎన్ మెడికల్ షాప్

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహం కూడళిలోగల కేబీఎన్ మెడికల్ షాపు లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేసినట్లు అనంతపురం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపు నడుస్తోందని నాశిరకమైన మందులు విక్రయిస్తూ మందుల కొన్నవారికి బిల్లులు కూడా ఇవ్వడంలేదని చర్యలు తీసుకోవాలన్న డిమాండ్‌తో సీపీఎం పార్టీ సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన క్రమంలో మంగళవారం ఆయన మెడికల్ షాపును తనిఖీ చేశారు. అనంతరం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హనుమన్న విలేఖరులతో మాట్లాడుతూ మెడికల్ షాపులో నిబంధనల మేరకు ఉండాల్సిన ఫార్మసిస్టు లేకపోగా మందుల అమ్మకాల వివరాలు తెలియజేసే షెడ్యూల్-హెచ్ రిజిస్టర్ నిర్వహించడంలేదని గుర్తించి షాప్ లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకొని ఆ వెంటనే మూయించడం జరిగిందన్నారు. విచారణ పూర్తి నివేదికను డ్రగ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు అందజేస్తామన్నారు. మెడికల్ షాపులో ప్రభుత్వ వైద్యుడి క్లీనిక్ గురించి స్పందిస్తూ ఈ విషయం తమకు సంబంధంలేదని చెప్పుకొచ్చారు.

## 20 సెంట్ల స్థలాన్ని స్వాధీనం చేసుకున్న గ్రామ పంచాయతీ

- స్థలాన్ని ఎవరూ ఆక్రయించుకుండా హెచ్చరికల బోర్డు ఏర్పాటు

స్థలాన్ని స్వాధీనం చేసుకొని బోర్డు ఏర్పాటు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని సర్వే నంబర్ 560/ఎ/2 ఎల్‌పీ నంబర్ 5/04 లోని 20 సెంట్ల పబ్లిక్ పర్పస్ స్థలాన్ని సోమవారం పంచాయతీ తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. గత 2006లో 40 సెంట్ల పబ్లిక్ స్థలాన్ని పట్టణానికి చెందిన ఉరవకొండ చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్‌కు కేటాయించగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరుగని కారణంగా స్థలాన్ని పంచాయతీయే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నించిన క్రమంలో వివాదం కోర్టులకు వెళ్లగా కోర్టు స్థలం పొందిన సంస్థకు అనుకూలంగా తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సదరు 40 సెంట్ల స్థలంలో 20 సెంట్ల స్థలాన్ని గ్రామ పంచాయతీకు వెనక్కు ఇవ్వడానికి స్థలం పొందిన ఉరవకొండ చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్ ముందుకొచ్చి మిగిలిన స్థలంలో జౌళీశాఖ నిధులతో చేనేత పారిశ్రామిక షెడ్లు-కామన్ వర్క్ షెడ్లు నిర్మాణ పనులకు వినియోగించుకోవడానికి అనుమతులివ్వాలని ప్రతిపాదించగా గతనెల 27న జరిగిన పంచాయతీ అత్యవసర సమావేశం సుదీర్ఘంగా చర్చించి స్థలాన్ని వెనుక్కు తీసుకొనే ప్రతిపాదనకు పంచాయతీ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే 20 సెంట్ల స్థలాన్ని స్వాధీనం చేసుకున్న పంచాయతీ స్థలాన్ని మరెవరూ ఆక్రమించుకోకుండా అక్కడ హెచ్చరికల బోర్డును సైతం ఏర్పాటు చేసింది. స్వాధీనం చేసుకున్న స్థలాన్ని ప్రజా ఉయోగాలకు వినియోగించడం జరుగుతుందని కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి వెన్నెల శిక్షణ శిబిరం

- హాజరైన గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్ర మహాస్వామి

శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥ కరిబసవరాజేంద్ర మహాస్వామి

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త :** చిన్ననాటి నుండే మంచి నడవడికతో పెద్దలపట్ల గౌరవభావంతో వ్యవహరిస్తూ గురువులు చెప్పే విషయాలను శ్రద్ధగా మనసం చేసుకొంటే భవిశత్తు బాటుందని ఉరవకొండ గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డా॥కరిబసవ రాజేంద్ర మహాస్వామి అన్నారు. 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నిస్వార్థ, అభయ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మే 6వ తేదీ నుండి మోదలై నెలరోజులపాటు కొనసాగిన వేసవి వెన్నెల ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం మంగళవారం పాఠశాలలో జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఉత్తరాధికారి మాట్లాడుతూ శిబిరంలో అనువజ్ఞులు చెప్పిన అంశాలను నిత్యం మననం చేసుకోవాలన్నారు. చిన్ననాటి నుండే మంచి లక్ష్యాన్ని పెట్టుకొని బాగా చదువుకోవాలని అప్పుడే తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకానికి సార్థకత ఏర్పడుతుందన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు యోగ, భగవద్గీత, నీతి పద్యాలు, నీతి కథలు, భజనలు, ప్రార్థన శ్లోకాలు, మన భారతీయ సనాతన ధర్మం, నాట్యం, దేశభక్తి గీతాలు, కోలాటం, ఆటలు, గుడ్ హ్యాండ్ రైటింగ్, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తాటికొండ వెంకట్, శిబిరం కోఆర్డినేటర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి గడ్డ కట్టిన సిమెంటు..!

- రాకెట్లలో సచివాలయం వెనుక ముళ్లపొదల్లో వందల బస్తాల సిమెంటు- ప్రతి సిమెంటు బస్తాపై నాట్ ఫర్ రీసేల్ అని ముంద్రించివున్న వైనం- సిమెంటు గడ్డకట్టడానికి కారణం అధికారుల నిర్లక్ష్యమా లేదా కాంట్రాక్టరా?
- ప్రభుత్వ ధనం వృధా కావడంపై మండిపడుతున్న గ్రామస్థులు

ముళ్ల పొదల్లో పాడేసిన సిమెంటు బస్తాలు

సిమెంటు బస్తాపై నాట్ ఫర్ సేల్ అని ముంద్రించివున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త :** ప్రభుత్వం సరఫరా చేసిన సిమెంటు నిర్లక్ష్యం కారణంగా గడ్డకట్టి ఎవరికీ ఉపయోగపడకుండా పోయింది. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోగల సచివాలయం వెనుకవైపున ముళ్లపొదల మధ్యలో గడ్డకట్టిన వందల సిమెంటు బస్తాలు పడేయడం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 53 గ్రేడ్ సిమెంటు బస్తా ఒకటి 350 నుండి 400 రూపాయల వరకు కంపెనీలను బట్టి ధర ఉండగా ఇక్కడ మాత్రం వందల బస్తాల సిమెంటు ఎవరికీ ఉపయోగపడకుండా ఇలా పడేయడంపై గ్రామస్థులు మండిపడుతున్నారు. సిమెంటు బస్తాలు నిలువ చేసే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించని ఫలితంగా బస్తాల్లోని సిమెంటు గడ్డకట్టిపోయినట్లు తెలుస్తుండగా ప్రతి సిమెంటు బస్తాపై నాట్ ఫర్ రీసేల్ అని ముద్రించి ఉండటంతో ఈ సిమెంటు ప్రభుత్వం సరఫరా చేసినదని స్పష్టమౌతోంది. అయితే ఇంతపెద్దఎత్తున సిమెంటు గృహనిర్మాణ శాఖకు సంబంధించినది కాదని ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం కాంట్రాక్టరుకు రాయితీతో అందించిన సిమెంటని స్పష్టమౌతోంది. సచివాలయం పక్కనే ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ భవనం ఇటీవలే నిర్మాణం పూర్తి చేసుకోగా అక్కడే రైతు భరోసా గోడౌన్ నిర్మాణంలో ఉంది. పీహెచ్‌సీతోపాటు ఈ గోడౌన్ నిర్మాణం కోసం తీసుకొచ్చిన సిమెంటు బస్తాలే నిర్లక్ష్యంకారణంగా గడ్డకట్టడంతో కాంట్రాక్టర్ పడేసినట్లు తెలుస్తోంది. గడ్డకట్టి ఎందుకూ పనికిరాకుండా పోయిన సిమెంటుబస్తాలు సక్రమంగా వినియోగించివుంటే ఈ పాటికి గోడౌన్ నిర్మాణం పూర్తి అయ్యేదని ఇప్పుడు ఇలా ప్రజాధనం వృధా అయ్యేది కాదని స్థానికులు వాపోతున్నారు. సిమెంటు పనికిరాకుండా పోవడానికి కారణమైన వారిని గుర్తించి ప్రభుత్వం వారికి ఇచ్చిన రాయితీ ను రికవరి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కొండపి ఎమ్మెల్యే డోలా వీరాంజినేయ స్వామికి జగన్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి

- శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి

శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు బికె.పార్థసారథి

**పెనుకొండ, జూన్ 6 ప్రభాతవార్త :** కొండపి ఎమ్మెల్యే డోలా వీరాంజినేయస్వామికి జగన్‌ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య రాజ్యమా..? ఫ్యాక్షన్ రాజ్యమా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే డోలా వీరాంజినేయులు స్వామి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమన్నారు. ఒక ప్రజా ప్రతినిధి పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే వీరాంజినేయులు స్వామి, వైసీపీ ప్రభుత్వం కక్షకట్టి వ్యవహరిస్తోందన్నారు. ప్రశాంత వాతావరణమునకు పెట్టింది పేరైన కొండపి నియోజకవర్గంలో ఫ్యాక్షన్ తీరు అత్యంత అమానుషంగా ఉందని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే వీరాంజినేయస్వామి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత అమానుషమని, ఒక ప్రజా ప్రతినిధి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు రాజ్యాంగానికి విరుద్ధమని, ఆ పోలీస్ అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బికె డిమాండ్ చేశారు. పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవమరించడం సరికాదని, వైసీపీ కార్యకర్తలుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బికె.పార్థసారథి విమర్శించారు. దళిత నాయకుడైన స్వామి గొంతు నొక్కడానికి ఈ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని, వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అహంకార ధోరణిని దళిత సమాజం గమనిస్తున్నారని, మీకు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## మైరాడా ఆస్తుల్ని పంచాయితీ స్వాధీనం చేయండి

- సర్పంచు కరుణాకర్‌గౌడ్

మైరాడా అధికారికి వినతి పత్రం అందిస్తున్న సర్పంచు

**గుడిబండ, జూన్ 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మైరాడా సంస్థ వారి ఆస్తుల్ని పంచాయితీకి స్వాధీనం చేయాలని స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ మైరాడ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ ఫెర్నాండేజ్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో మైరాడ సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉండడం వల్ల ఎవరికి ఎటువంటి ఉపయోగం లేనందువల్ల ప్రస్తుతం గ్రామ పంచాయితీకి అప్పగించాలని కోరామన్నారు. గ్రామ పంచాయితీకి అప్పగించడం వలన మండలంలోని ప్రజలకు ఉపయోగకరంగా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్కే నరసింహప్ప, శ్రీరామప్ప, రాజు, నాగరాజు, పెట్రోల్ బంక్ తిప్పేస్వామి, గ్యాస్ నాగరాజు, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ మీదుగా బెంగుళూరుకు బస్సు సౌకర్యం కల్పించండి

- కర్నాటక మంత్రిని కోరిన సర్పంచు

**గుడిబండ, జూన్ 6 ప్రభాతవార్త :** మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం బెంగుళూరుకు వెళ్తుంటారని మండల ప్రజల సౌకర్యార్థం కెఎస్ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గుడిబండ గ్రామ సర్పంచు కరుణాకర్‌గౌడ్ కర్ణాటక రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కరుణాకర్‌గౌడ్ మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రం పావగడ నుంచి గుడిబండ మండలం మీదుగా శిరా తుంకూరు మీదుగా బెంగుళూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి సహకారంతో చరవాణి ద్వారా రామలింగారెడ్డిని కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎల్కే నరసింహప్ప, శ్రీరామప్ప, రాజు, గుడ్డదహళ్లి నాగరాజు, పెట్రోల్ బంక్ తిప్పేస్వామి, గ్యాస్ నాగరాజు, లింగన్న, రంగధామప్ప తదితరులు పాల్గొన్నారు.

## త

# ఫీజులు కట్టలేదని తరగతులు రద్దు చేయడం దారుణం

ఎస్కేయూ,జూన్ 6,ప్రభాతవార్త: ఎస్కేయూ లా విభాగం విద్యార్థులు ఫీజులు కట్టలేదని వర్శిటీ అధికారులు తరగతులను రద్దు చేయడం దారుణమని ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన మాట్లాడుతూ శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం నందు లా విభాగంలో నాలుగవ,ఆరవ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి వసతి దీవెన,విద్యా దీవెన అందకపోవడంతో విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు కొన్ని కారణాలవల్ల ఫీజులు కట్టలేదు ఎందుకంటే ప్రభుత్వం విద్యార్థుల పేరెంట్స్ ఖాతాలో జమ చేస్తామన్న మొత్తాన్ని ప్రభుత్వం జమ చేయకపోవడంతో విద్యార్థులు విశ్వవిద్యాలయానికి ఫీజులు కట్టలేని విషయం గమనించాలి,కానీ విశ్వవిద్యాలయ అధికారులు మాత్రం కచ్చితంగా ఫీజులు కడితేనే తరగతులు నడుపుతామంటూ ప్రస్తుతం నడుస్తున్నటువంటి తరగతులు ఉన్నపలంగా రద్దు చేయడాన్ని ఆలిండియా స్టూడెంట్స్ అసోషియేషన్ పూర్తిగా ఖండిస్తుంది. ఎందు ంటే ప్రభుత్వం ఇవ్వవలసిన మొత్తాన్ని ఇప్పటిదాకా విద్యార్థులకు ఇవ్వకుపోగా విద్యార్థులను మాత్రం కచ్చితంగా కట్టాలి అంటే బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఏ విధంగా వేలాది రూపాయలు కడతారో వర్సిటీ అధికారులు చెప్పాలి,ఎందుకంటే ప్రభుత్వం చేత నడుపుతున్నటువంటి ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు కూడా ఇలా విద్యార్థులపై ఫీజుల భారం మోపి విద్యార్థులను ఉన్నత విద్యాకు దూరం చేయడం కాదా, కాబట్టి విద్యార్థులకు తరగతులు నిర్వహించి వారికి హాస్టల్ వసతి కల్పించి వారి నుంచి ప్రభుత్వం అంది ంచిన సొమ్మును మాత్రమే జమ చేయించు కోవాలి, ఇప్పటికైనా యూని వర్శిటి అధికారులు గమని ంచి లా విభాగంలో తరగతులు నిర్వహించాలని కోరుకుంటున్నాము.లేని పక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ నాయకులు పుల్లలరేవు మంజునాథ్,కృష్ణ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్కేయూ నందు లా విభాగంలో తరగతులు,వసతి కల్పించాలని రిజిస్ట్రారుకు వినతి అందజేస్తున్న దృశ్యం

## ప్రతి ఆశా కార్యకర్త సంబంధించిన గృహాలను సందర్శించాలి

గార్లదిన్నె, జూన్ 6 ప్రభాతవార్త

ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మంగళవారం ఆశా సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఆశా గృహ సందర్శన తప్పక చేయ్యాలని, గృహ సందర్శన సమయంలో గర్భవతులను, బాలింతలను తగు ఆరోగ్య సేవలను అందిం చాలి. ఈ నెల 5వ తేది నుంచి 17వ తేది వరకు ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతి ఆశా వారి గ్రా మ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్స్‌ను విజిట్ చేసి 5 సంవత్సరాలలోపు పి ల్లలు అతిసార వ్యాధితో బాధపడుతున్న వారికి ఓఆర్ ఎస్ పాకెట్స్, జింక్ మాత్రలు యివ్వాలని, ప్రతి గృహమును సందర్శించి 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను పరీక్షించి వారిలో ఎవరైనా అతిసార వ్యాధికి గురైన వారిని గుర్తించి వారికి ఓఆర్ఎస్ పాకెట్స్, జింక్ మాత్రలు తప్పక ఇవ్వాలని, వారికి అతిసార వ్యాధి లక్షణాలను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, హ్యాండ్ వాష్ గురించి డాక్టర్ గౌతమి అవగా హన తెలియజేశారు. హెల్త్ సెం టర్లు, అంగన్‌వాడీ సెంటర్లలలో ఒరిస్సా కార్నర్స్ తప్పక ఏర్పాటు చేయాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమానికి ఒక రోజు ముందుగానే గ్రామంలో టామ్‌టామ్ లేదా దండోరా వేయించాలని సూచించారు. అలాగే నూతన గర్భవతులను 12 వారాల్లోపు ఆ రోగ్య కేంద్రంలో నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల డా.హనీశా, సిహెచ్ఓ లోకనాథ్, ఆశా నో డల్ అధికారి అరుణ కుమారి, సూపర్‌వైజర్స్, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ్య కార్యదర్శిగా ఓతూరు పరమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

ఈ నెల 05, 06 తేదీల్లో విశాఖపట్నంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఎస్ఎఫ్ఐ అనంత పురం జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న ఓతూరు పరమేష్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సం దర్భంగా ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చి నటువంటి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు విపి సానుకి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శిలు ప్రసన్నకుమార్, అశోక్‌కి రాష్ట్ర కమిటీ సభ్యులకి ధన్య వాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యాపారం కాషాయి కరణ చేయడం కోసం శ్రీకారం చుట్టిందని, దీనికి వ్యతిరేకంగా ఎస్ ఎఫ్ఐ ఇప్పటికే దేశ వ్యాప్తంగా పోరాటం సాగిస్తుందన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా నూతనంగా అనంతపురం జిల్లా నుంచి రజిత, వైటిసి రమేష్, బంగి శివ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి అనుషద్, అభిరామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర కమిటీకి సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఓతూరు పరమేష్

## ప్రతి ఒక్కరూ ప్రకృతికి అనుగుణంగా జీవించాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

అనంతపురంలోని నెహ్రూ యువ కేంద్రం సమావేశ మందిరంలో అనంతపురం నెహ్రూ యువ కేంద్రం, యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోషి యేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనంతపురం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి మాట్లాడుతూ.. యువతి, యువకులు ప్రకృతిపై సాను కూల దృక్పథాన్ని కలిగి ప్రకృ తికి సహజ సిద్ధంగా జీవించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. మి షన్ లైఫ్‌లో భాగంగా విద్యార్థుల చేత పతంజలి యోగ గురువు మహేష్ బాబు యోగా చేయించారు. యువతి యువకులు పర్యవరణ పరి రక్షణకు కట్టుబడి ఉంటామని మిషన్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో యువ మిత్ర వెల్ఫేర్ అసో షియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మోహన్‌రెడ్డి, యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్, కేవీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్‌వైకె జాతీయ కార్య కర్తలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

## క్లాక్ టవర్ ఫ్లైఓవర్‌కి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

క్లాక్ టవర్ ఫ్లైఓవర్‌కి మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, జిల్లాప్రధాన కార్యదర్శి సి.పాల్ కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు. 1921లో కర్నూల్ జిల్లా కల్లూరు మండలం పెద్దపాడులో ఒక పేద దళిత కుటుంబంలో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించిన దామోదరం సంజీవయ్య నియమ నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరుగా ఉండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1956లో నీలం సంజీవరెడ్డి కాబినెట్‌లో కార్మిక, శాఖ మంత్రిగా పని చేశారన్నారు. ఆయన నిబద్ధతను గుర్తించి అప్పటి కాంగ్రెస్ పార్టీ పెద్దలు దామోదరం సంజీవయ్యని ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ ముఖ్య మంత్రిగా 11 జనవరి 1960న నియమించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రాజా, రమేష్, నరేష్, రవిరాజ్, రజీకాంత్, బాబువావ్, శాంతిముని, గంగాధర్, రవి, రవీంద్ర, నాగన్న, మనోహర్, నాగప్ప, శంకర్, మునిస్వామి, నారాయణదాసు, శ్రీరాములు, కేశవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో దళిత ఎమ్మెల్యేలకు రక్షణ కరువు - ఎమ్మెల్యే డోలా వీరాంజినేయ స్వామిపై దాడిని ఖండించిన బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

గార్లదిన్నె, జూన్ 6 ప్రభాతవార్త

గార్లదిన్నె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేకు రక్షణ లేదని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మి నరసింహులు ఆరోపించారు. మంగళశారం స్థానిక తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. వైకాపా పాలనలో ప్రకాశం జిల్లా కొండేపి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డోలా వీరాంజినేయులు స్వా మిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం కక్ష సాది ంపు దోరణిలో భాగంగా ఈ దాడి జరిగిందని తెలిపారు. దళితులు గిరిజనులపై దాడి జరగడం పరిపాటిగా మారిందని, సామాన్య ప్రజలకే కాదు ఎమ్మెల్యేలకు సైతం రక్షణ కరువైందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇలా దాడులు జరుగుతున్న మౌనం వహజ ంచడం సరికాదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బండి పరుశురాముడు, శాలివాహన సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ ఓబుళపతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య

## రాప్తాడు ఎమ్మెల్యేకు వైఎస్ఆర్‌టిఎఫ్ నేతల జన్మదిన శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి అనంత పురం జిల్లా గౌరవాధ్యక్షులు పిజెవి. భాస్కర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వీరాంజినేయులు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ప్రకాష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నేతలు

## తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిడిఓ,ఏఓ కార్యదర్శులు

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ఎంపిడిఓ బాబాఫకృద్దీన్,ఏఓ వెంకటచలపతి,పంచాయితీ కార్యదర్శులు నరసింహరెడ్డి, ముత్యాలరెడ్డి, అశోక్‌బాబు, రామకృష్ణ, మహేశ్వరరెడ్డి,ఎ పేమ్‌కుమార్, సర్దార్ వలి, మల్లికార్జునరెడ్డి, హిదయతుల్లా,లక్ష్మినారాయణ జన్మదిన వేడుక సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో కలసి మండల పరిషత్ కార్యాలయం తరుపున పుట్టీన రోజు శుభాకాంక్షలు తెలపడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగాను అదే విధంగా ఆయుఆరోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపిడిఓ, ఏఓ,పంచాయితీ కార్యదర్శులు

## ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆయురారోగ్యాలతో జీవించాలి జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహేమ్యా రెడ్డిపారి నాగరాజు, సభ్యులు.

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆయురారోగ్యాలతో నూరేళ్ళు జీవిం చాలని జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహేమ్యా నాగరాజు,సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిజన్మదిన వేడుకలు సందర్భంగా వారు ఎమ్మెల్యే నివాసనికి పోయి ముందుగా ప్రార్థన చేసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పుట్టీనరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగాను అదే విధంగా ఆయుఆరోగ్యాలతో జీవించాలని ఆ యేసు ప్రభువును కోరుకోవడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ జిఆర్ ఆనంత్, జాయింట్ సెక్రటరీ మనుష్య,సభ్యులు శాంతవర్ధన్, జాషువా, లాబాను, నజరేతు,సురేష్ కుమార్,శ్యామ్,మల్లేష్,రవి,జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపు తున్న జిల్లా పాస్టర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,సభ్యులు

## పేద ప్రజల ఆశాజ్యోతి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రాచానపల్లి సర్పంచ్, ఎంపిటీసి,నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలోని పేద ప్రజల ఆశాజ్యోతి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్ని రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్ ,ఎంపి టీసి గౌస్,నాయకులు పూజారి రామోహన్, ఉట్టీబాలకృష్ణ, రామాంజినేయులు,భానుకోట శివ, తెలిపారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పుట్టీనరోజు సందర్భంగా వారు మంగళవారం ఎమ్మెల్యే నివసంలో ఆయనను కలసి పుష్పగుచ్చాం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని రైతులు, కార్మికులు,పేద ప్రజలకు,ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆశాజ్యోతిగా నిలిసి వారి జీవితాల్లో వెలుగులు తీసుకవచ్చిన దేవుడు అన్నారు.సిఎం జగన్ పాలనలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన ప్రతి హమీని నేర్వార్చుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పుట్టీనరోజు శుభాకాంక్షలు తెలుపు తున్న రాచానపల్లి నాయకులు

## పివికెకె డిగ్రీ కళాశాలలో ప్రాంగణనియామకాలు - 28 విద్యార్థులు ఎంపిక

అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త బ్యూరో

నగరంలోని పివికెకె డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం రోజు జరిగిన క్యాంపస్ నియామకాల్లో బెంగుళూరుకు చెందిన సాగిలిఇ కంపెనీ ప్రాంగణ నియామకాల్లో కళాశాలకు చెందిన 28 విద్యార్థులు ఎంపిక పట్ల శ్రీ బాలాజీ విద్యా సంస్థలు అధినేత డా.పల్లె రఘునాథరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతోపాటుగా వారి భవిష్యత్తుకు భరోసా కోసం ఉపాధి అవకాశాలు కళాశాలలోనే ప్రాంగణ నియామకాల ద్వారా చేపడుతున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. హెచ్ఆర్ రౌండ్, ఇంటర్వ్యూ, ఆన్ లైన్ పరీక్ష ద్వారా జరిపిన ప్రక్రియల్లో 28 మంది ప్రాసెస్ అనలిస్టులుగా ఏడాదికి రూ.4.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ ధనుష్, డైట్ కళాశాల వీర ప్రిన్సిపాల్ ప్రకాష్, నియామకాల అధికారులు బాబా, కేశవయ్య, వెంకట్, నరేంద్రరెడ్డి, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన అభ్యర్థులు

## రాష్ట్రం విడిపోయే నాటికి ఉన్న ప్రతి కాంట్రాక్ట్ లెక్చరర్‌ను క్రమబద్ధీకరణ చేయాలి - ఎపి గవర్నమెంట్‌కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ 2014కు 5 సంవత్సరాల సర్వీసుకు బదులు రాష్ట్రం విడిపోయే నాటికి ఉన్న ప్రతి కాంట్రాక్టు లెక్చరర్‌ను క్రమబద్ధీకరణ చేయాలని ఎపి గవర్నమెంట్‌కాంట్రాక్ట్ లె క్చరర్స్ అసోషియేషన్ నేతలు కోరారు. సోమవారం నిర్వహించిన చర్చల్లో 2014 సంవత్సరం నాటికి జూన్ 2కు 5 సంవత్సరాలు పూర్తి అయిన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నిర్ణయము తీసుకున్నట్లు మీడియా ద్వారా తెలసుకున్నామన్నారు. ఈ నిర్ణయం వల్ల కాంట్రాక్టులెక్చరర్లకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, కోశాధికారి జె.పాలెంరాజు, మహిళా కార్యదర్శి ఎం.మైథిలి, శంకర్‌నాయక్, శాంతిస్వరూప్, మురళీ, శాంతిభాయి, సత్యనారాయణమ్మ, జనార్ధన్‌రెడ్డి, ఖాదర్‌బాషా, ఖాదర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వై.రామకృష్ణరెడ్డి

అనంతపురం రూరల్, జూన్ 06ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి రాచానపల్లి వైకాపా నాయకుడు వై.రామకృష్ణరెడ్డి జన్మ దిన వేడుక సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగాను అదే విధంగా ఆయు ఆరోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వై.రామకృష్ణరెడ్డి,

## ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పాపంపేట ఎంపిటిసి సందీప్ యాదవ్

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పాపం పేట ఎంపిటిసి సందీప్ యాదవ్ జన్మదిన వేడుక సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాం అందించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియో జకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా నాయ కులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగాను అదే విధంగా ఆయుఆరోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపు తున్న పాపంపేట ఎంపిటిసి సందీప్ యాదవ్.

## దళిత మహిళ సర్పంచ్ పై దుష్ప్రచారం తగదు

బుక్కరాయసముద్రం జూన్ 6 ప్రభాతవార్త

దళిత మహిళ సర్పంచు పై కావాలనే కొందరు పనికట్టుకొని దుష్ప్రచారం చేసున్నారని బుక్కరాయసముద్రం మేజర్ పంచాయితీ సర్పంచు ఎ. పార్వతి ఆరోపించారు.సర్పంచగ అదికారం చేపట్టినప్పటినుండి పంచాయితీ పరిదిలో కోటిరూపాయల పైగా పనులు చేసిన మాట వాస్తవం.పంచాయితీ పరిదిలో చేసిన పనుల వివరాలు దేవరకొండ పైకి ఎల్ఇడి లైట్లు,జనచైతన్యకాలని, బుక్కరాయసముద్రం గ్రామంలోని పాత ఎస్సీ కాలనిల్లో సీసీరోడ్లు,డ్రైనేజులు, గౌరయ్య కొట్టాల్లో మంచినీరు బోరు పైపులైన్ కొత్త మోటర్ ఏర్పాటు, పారుశుద్ధ్యకార్మికుల వేతనాల బిల్లులు,ఇతర కార్యక్రమాలకు ఉపయోగించిన బిల్లుల వివరాలు కూడ అందుబాటులో ఉన్నాయన్నారు. చేసిన ప్రతి పని రికార్డుచేసి అక్విటెన్సులు, ఎంబుక్‌లు సంబందిత అదికారులు తయారుచేశారు. చేసిన పనులకు బ్యాంకుల ద్వారా ఎవరికెంత నగదు చెల్లించిన వివరాలు కూడ అందుబాటులో ఉన్నాయి.గతంలో పనిచేసిన పంచాయితీ కార్యదర్శికి నాకు ఎలాంటి విభేదాలు లేవు మంచి సహాయ సహకారాలు అందించారు.పంచాయితీలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నా పై తప్పుడు ఆరోపనలు చేస్తున్నారు.ఏఏ పనులు ఎవరుచేశారో,ఎంతెంత చేశారో ఆ వివరాలను బహిరంగంగా ప్రకటిస్తాం దళిత సర్పంచునని ఉద్దేశ్య పూర్వకంగా నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

## అతిసార నియంత్రణ వారోత్సవాలు విజయవంతం చేయండి

బుక్కరాయసముద్రం, జూన్ 6 ప్రభాతవార్త

అతిసార నియంత్రణ వారోత్సవాలు విజయవంతం చేయాలని వైద్యాదికారి స్వాతిలక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అర్బన్ హెల్త్‌సెంటర్‌లో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు ఈ నెల 5వ తేది నుండి 17వరకు ఉధృత అతిసార నియంత్రణ వారోత్సవాలు భాగంగా ప్రతి ఆశా కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను గుర్తించి అతిసార విరోచనాల పై ప్రత్యేక అవగాహన కల్పించాలి.జూన్ 30 తేదివరుకు మలేరియా వారోత్సవాల్లో భాగంగా ఆశా కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు.మలేరియా లక్షణాలు ఉన్నావారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు పంపాలన్నారు.జూన్ 16తే దినుండి కుష్టు వ్యాధిపై ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆశా నోడల్ ఆఫీసర్ చెన్నమ్మ, హెల్త్ ఎడ్యుకేట ర్‌ఫాతిమా, సూపర్ వైజర్లు ఈశ్వరమ్మ, ఈశ్వరమ్మ,ఫార్మసిస్ట్ బాషా,హెల్త్ అసిస్టెంటు ధనుంజయ, శివానంద, ఆనందు,ఆశావర్కర్లు తదితిరులు పాల్గొన్నారు.

ఆశా డే కార్యక్రమంలో మాట్లడుతున్న వైద్యాదికారి స్వాతిలక్ష్మి

## క్లాప్ నోడల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ ఆఫీసర్స్‌తో సమీక్ష సమావేశం

అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ జి.రమణారెడ్డి క్లాప్ నోడల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ ఆఫీసర్స్‌తో నగర పాలక సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్డు సచివాలయాలపైన పర్యవేక్షణ, ప్రజలకు అందించే సర్వీసులు సకాలంలో సక్రమంగా అందేలా చూడాలని ముఖ్యంగా పారిశుద్ధ్యం మెరుగుదలకు కషి చేయాలని ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సక్రమంగా వేరు చేసి సేకరించే విధంగా వార్డు శానిట

04ATP06_04ATP06.qxd 06-06-2023 PM 11:10 Page 1



## ఘనంగా శ్రీనివాస్‌నాయక్ జన్మదిన వేడుకలు

శింగనమల, జూన్ 6 ప్రభాతవార్త

గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయక్‌ను ఆలూరు సాంబశివారెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తనకు గుర్తింపును ఇచ్చి, శింగనమల నియోజకవర్గం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పదవిని నా భార్యకు ఇవ్వడం చాలా సంతోషకరమని, ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు జి.మల్లికార్జున నాయక్, జిల్లా అధ్యక్షులు సాకే ఆనంద్, మహిళా అధ్యక్షురాలు శోభాభాయి, శింగనమల మండల అధ్యక్షులు ఎం.భాస్కర్‌నాయక్, మండల గౌరవాధ్యక్షులు ఎం.రామకృష్ణనాయక్, వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్, రాయలసీమ యువజన అధ్యక్షులు భాస్కర్‌నాయక్, ఆంజినేయులు, ఎమ్మార్పిఎస్ ముక్తాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

## క్రికెట్ లీగ్-2023 మ్యాచ్‌లు..

### - 68 పరుగుల తేడాతో అనంత రజింగ్ స్టార్స్ ఘన విజయం - కొగటం వారియర్స్ విజయంసాధించిన స్పార్టాన్స్

మ్యాచ్‌లోని దృశ్యాలు

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులు

అనంతపురం, జూన్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోషియేషన్ తరుపున క్రికెట్ లీగ్-2023 తలపెట్టిన విషయం విధితమే. ఈ సందర్భంగా మంగళవారం శరవణ స్లగ్గర్స్ వర్సెస్ అనంత రైజింగ్ స్టార్స్ మధ్య పోటీ క్రికెట్ ప్రియులకు ఆసక్తి రేపింది. మ్యాచ్ వివరాల మేరకు.. శరవణ స్లగ్గర్స్ టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకున్నారు. అనంత రైజింగ్ స్టార్స్-20 ఓవర్లలో 183/8 సాధించారు. బ్యాట్స్ మెన్ ఎస్.కమిల్ 34 మంతుల్లో 45 పరుగులు సాధించి టీంలో అధిక పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన శరవణస్లగ్గర్స్ 20 ఓవర్లలో 115/9 సాధించారు. బ్యాట్స్ మెన్ పి.మణిదీప్ 37 బంతుల్లో 39 పరుగులు చేసి టీంను ముందుకు నడిపించేందుకు కృషి చేశారు. అనంత రైజింగ్ స్టార్స్ 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ ఎస్.కమిల్ అవార్డును విశాల్ విజయ్‌కుమార్ టెన్నిస్ కోఆర్డినేటర్, నెట్స్ ప్రధానం చేశారు. డా.సుప్రజాచౌదరి మ్యాచ్‌లో వారి ప్రదర్శనలకు ఎస్.కమిల్, పి.అర్జున్ టెండూల్కర్ అండ్ ప్రమోద్‌లకు రూ.5000 హెల్త్ కార్డులు అందించారు. అనంతరం కోగటం వారియర్స్ వర్సెస్ స్పార్టాన్స్‌ల మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో టాస్ గెలిచిన స్పార్టాన్స్ ఫీల్డ్‌ని ఎంచుకున్నారు. మొదట బ్యాటింగ్ చేసిన కొగటం వారియర్స్ 20 ఓవర్లలో 155/5 పరుగులు చేసింది. ఇందులో బ్యాట్స్ మెన్ బిఎస్.విజయ్‌కుమార్ 45 బంతుల్లో 69 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన స్పార్టాన్స్ 19.4 ఓవర్లలో 156/6 సాధించి విజయం సాధించింది. ఇందులో 46 బంతుల్లో 57 పరుగులు సాధించిన పి.గిరినాథ్‌రెడ్డి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు కె.రవిశంకర్, ఖాతా, ఎఎన్ఎ ప్రధానం చేశారు. ఈ మ్యాచ్‌లను ఆర్డిటి డైరెక్టర్ పి.సాయికృష్ణ వీక్షించారు. ఎడిసిఎ కార్యదర్శి కె.మధు ఆచారి, ఎఎంసి డిప్యూటీ మేయర్ కె.భాస్కర్లు సైతం వీక్షించారు. కోచ్‌లు శర్మాస్‌వలి, హరినాథ్‌రెడ్డి, నరేష్, ప్రవీణ్, భానుప్రకాష్, షోయబ్, భార్గవ్, దాదాఖ లందర్, ఎస్‌అండ్‌సి బొమ్మన్న, ఆర్.కుమార్ తిలకించి మ్యాచ్ ఏర్పాట్లు చేశారు. ఇకపోతే..నేడు (బుధవారం) కొగటం వారియర్స్ వర్సెస్ శరవణస్లగ్గర్స్-మార్నింగ్ మ్యాచ్, అనంత రైజింగ్ స్టార్స్ వర్సెస్ స్పార్టాన్స్- మధ్యాహ్నం మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు.

## నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికే దక్కుతుంది

### జన్మదిన వేడుకలలో ఉప్పరపల్లి సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు.నాయకులు

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు మేలు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికే దక్కుతుం దని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు,నాయకులు తెలిపారు.మంగళవారం ఉప్పరపల్లి గ్రామం సర్పంచ్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులుఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బారీ ఏర్పాట్లు చేసి ప్రకాష్‌రెడ్డి 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరంలోకి అడుగు పెడుతుండంతో ఎమ్మెల్యే 50 అడుగుల కటౌట్ ఏర్పాటు చేయడంతో పాటు 50 కేజీల కేక్‌ను కటి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులు, కార్మికులు,పేద ప్రజలు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిప్పిన దేవుడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేసి మాటతప్పని మడమతిప్పని నాయ కుడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి నేన్నారు. ప్రకాష్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగు తుందన్నారు. అనంతరం వారు ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, వైకాపా నాయకులు రాజారెడ్డి, నల్లప్పరెడ్డి, శివారెడ్డి,వెంకటేష్, నరసింహులు,క్రిష్ణ,బాలు, సాయి,చిట్టు, అంజి,ప్రకాష్, శంకర్,కృష్ణం రాజు,పవన్ ,రామాంజి, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సుభాకాంక్షలు తెలుపుతున్న సర్పంచ్,నాయకులు

## మాటతప్పని....మడమతిప్పని నాయకుడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

### వైస్.ఎంపిపి,కన్వీనర్లు,సర్పంచులు,ఎంపిటిసిలు ఆధ్వర్యంలోఘనంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు.

అనంతపురం రూరల్, జూన్ 06 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హమీలను 90 శాతం అమలు చేసి మాటతప్పని మడమతిప్పని నాయకుడుగా నిలిచిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాషరెడ్డినేన్ని ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణరెడ్డి,మండల కన్వీనర్లు గోవిందరెడ్డి,పవన్‌కుమార్, సర్పంచులు క్రిష్ణయ్య,సావిత్రి శ్రీనివాసులు,కృష్ణరెడ్డి, భాస్కర్‌రెడ్డి,ఎంపిటిసిలు సోమశేఖర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డితెలిపారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పుట్టీనరోజు సందర్భంగా వారు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి,అన ంతరం కేట్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని రైతులు, కార్మికులు,పేద ప్రజలు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిప్పిన దేవుడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డినేన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హమీ లను 4 సంవత్సరాల పాలనలోనే 99 శాతం అమలు చేసి మాటతప్పని మడమ తిప్పని నాయకుడు ఎమ్మెల్యేనేన్నారు. అనంతరం వారు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమ ంలో ఎంపిటిసి రాగే రేవతి పెద్ద ప్ప, వైకాపానాయకులుఒ బిలే సు, లింగమయ్య, రాఘవరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, విజయ చంద్రరెడ్డి, సుధీర్‌రెడ్డి, నరసింహరెడ్డి,చిన్న వెంకటప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం.

## సంక్షేమ సారధి జగన్ మోహన్‌రెడ్డి

### - చంద్రబాబును ఎవరూ నమ్మరు - టిడిపి మేనిఫెస్టో అబద్దాల పుట్ట - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

పెనుకొండ, జూన్ 6 ప్రభాతవార్త

సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పెనుకొండ మండలం శెట్టిపల్లి పంచాయితీ పరిధిలోని బొజ్జారెడ్డిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నాలుగేళ్లుగా సంక్షే మంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో అబద్దాల పుట్టా అని ఎ ద్దేవా చేశారు. తాము ఇప్పుడు అమలు చేస్తున్న పతకాలే ఉన్నాయని, చంద్రబా బును ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వ ంలో వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమం అందించినట్లు చెప్పారు. జడ్పి చైర్మన్ గిరిజమ్మ మాట్లాడుతూ.. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని అన్నారు. జనసేన పార్టీకి జెండా, అజెండా లేదని, పవన్‌కళ్యా ణ్‌కు నిలకడ లేదన్నారు. జనసేన స్టీరింగ్ చంద్రబాబు చేతుల్లో ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నాగలూ రు బాబు, సర్పంచు శ్రీదేవి, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపి రామాంజినేయులు, వైసీపీ నాయకులు, రామ్మోహన్‌రెడ్డి, సాయి, తిరుపాల్‌నాయక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే జడ్పి చైర్మన్‌లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

## పూలకుంటలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం - పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు

గుమ్మగట్ట,జూన్ 6.ప్రభాతవార్త: ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గుమ్మగట్ట మండలంలో పూలకుంట గ్రామ పంచాయితీ పరిధిలోని నేడు అయ్యప్ప నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నారని జడ్పిటిసి మహేష్,ఎంపీపీ భవాని మండల వైసీపీ కన్వీనర్ బోయ మంజునాథ్,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిసి గోవిందు పిలుపుని చ్చారు..రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లోని సంక్షేమ పథకాల అబ్దిలను ప్రజల చెంతకు చేర్చింది ఇందుకు సంబంధించిన బ్రౌజర్లను విప్ కాపు రామచం ద్రారెడ్డి ఈ గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి అందివను న్నా రు.ఈ కార్యక్ర మానికి మండలంలోని ప్రజా ప్రతినిధులైన ఎంపీపీ, జడ్పిటిసి,వైస్ ఎంపీపీలు,ఎంపిటిసిలు, సర్పంచ్‌లు,వైస్ సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,గ్రామ వాలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

## జగన్ పథకాలను కాపీ కొట్టిన చంద్రబాబు

### - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, జూన్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న పథకా ల ను చంద్రబాబు ప్రస్తుతం వాటిని మేనిఫెస్టోలో చేర్చడం హాస్యాస్పదంగా వుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మండలంలోని ఊటకల్లు గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంత రం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లహరిరెడ్డి, గుంతకల్లు మున్సిల్‌వైస్‌చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, ఎంపిపి విశాలాక్షి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కు మార్, జిల్లా నాయకులు మల్లయ్యయాదవ్, రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్, బేడల వెంకటరాముడు, కౌన్సిలర్లు శివ, ఫారుక్, వరదరాజులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే

## రక్తహీనత, పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు తీసుకోండి

### - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జూన్ 06, ప్రభాతవార్త

చిన్న పిల్లలు, బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో వివిధ సంక్షేమ పథకాల అమలుపై, గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయుటపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాల సాధనకు ప్రణాళిక బద్ధంగా అధికారులు పని చేయాలని, లక్ష్యసాధనలో పురోగతి లేనిచో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో భాగంగంగా 5 యేళ్ళలోపు చిన్నపిల్లలు, 10 నుండి 19 సంవత్సరాలలోపు బాలికల్లో రక్తహీనత, పోషకాహార లోపం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం పంపిణీ, గిరిజన సంక్షేమం, మహిళా శిశుసంక్షేమ వైద్యశాఖ అధికారులు తగినచర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో డ్రాప్‌ఔట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందు కోసం నెలవారి సర్వేలు నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో బాలికలు మరుగుదొడ్లు ఉపయోగించేలా ఉండాలని సూచించారు. గ్రామ సచివాలయాలు, ఎమ్మెల్యేల ద్వారా గుర్తించబడిన పనులకు ఆమోదం తెలిపిన పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 133 పనులకు ఆమోదం తెలపడం జరిగిందని, ధర్మవరం అర్బన్, కదిరి అర్బన్, గోరంట్ల, మడకశిర, పుట్టపర్తి అర్బన్, హిందూపురం అర్బన్, మండలాల్లో జరిగే పనులు పురోగతిలో ఉండాలని అధికారులను హెచ్చరించారు. వైఎస్ఆర్ సంపూర్ణపోషణ పథకంను అంగన్‌వాడీ కేంద్రాల్లో పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుక్కపట్నం, కదిరి వెస్ట్, ధర్మవరం, గాండ్లపెంట, తనకల్లు, ఓడిసి, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో వెనుకబడి ఉన్నారని, పురోగతి సాధించేలా ఐసిడిఎస్ సిబ్బంది సిడిపిఓలు కృషి చేయాలన్నారు. వైఎస్ఆర్ చేయూత, అమ్మఒడి, కాపు నేస్తం, తదితర కార్యక్రమాల్లో లబ్ధి పొందిన వారి టెస్ట్‌మే నియల్స్‌గ్రామ సచివాలయాల ద్వారా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ సమీక్షలో సిపిఓ విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిఎంహెచ్‌ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, బిసి సంక్షేమ అధికారి నిర్మలజ్యోతి, గ్రామ, వార్డుల నోడల్ అధికారి శివారెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ యువవాణి, ఎస్‌సి పిఆర్ఎల్ గోపాల్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

## పాయింట్ల కోసం అడ్డదారులు

### గతంలో ఇద్దరు హెచ్ఎంలపై విచారణ చేసిన వైనం - ఆ విచారణ ఏమైందోకూడా నేటికి తెలియని పరిస్థితి - తాజా బదిలీల్లో ప్రిఫరేన్స్యియల్,ఓహెచ్,యూనియన్ పాయింట్ల కింద దరఖాస్తులు - ఆ హెచ్ఎంలపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ పట్టించుకోని జిల్లా విద్యాశాఖ

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

అక్రమంగా పాయింట్లు పొంది దగ్గర స్థానాలకు వెళ్ళడానికి పలువురు హెచ్ఎంలు అడ్డదారులు తొక్కుతున్నారు. ఇద్దరు హెచ్ఎంపై గతంలో విచారణ చేసి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తాజాగా ఒకరు ప్రిఫరేన్సియల్, మరొకరు ఓహెచ్ కింద బదిలీకి దరఖాస్తు చేసుకోవడంతో గమనార్హం. జిల్లాలోని నార్పల మండలం కేశేపల్లి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తన కుమారుడికి గుండె చికిత్స చేయించడం వలన 2017లో దూర ప్రాంతం నుంచి ప్రస్తుత పనిచేస్తున్న స్థానానికి బదిలీ అయింది. కానీ ఆ కుమారుడు తల్లి మీద ఆధారపడకుండా స్వయంగా దూర ప్రాంతాల్లో చదువుకుని, ప్రస్తుతం పక్క రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు ఉపాధ్యాయ లోకం కోడైకూస్తుంది. కానీ ఆ హెచ్ఎం ఆ పాయింట్లనే ప్రస్తుత బదిలీల్లో కూడా ఉపయోగించుకుని సీనియార్టీ జాబితాలో ముందు వరుసలో నిలవడం గమనార్హం. నిజంగా కుమారుడు తల్లి మీద ఆధారపడ్డాడో లేదో అన్నది అతని స్టడీ సర్టిఫికెట్స్, ఉద్యోగానికి సంబంధించిన వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు భయటపడే అవకాశం వుంది. అదే విధంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంకి 70 శాతం అంగవైకల్యం లేకపోయినప్పటికీ గత బదిలీ కౌన్సిలింగ్‌లో పాయింట్లు లబ్ది పొంది ప్రస్తుతం కూడా ఓహెచ్ క్యాటగిరి కింద సీనియార్టీ జాబితాలో ముందు వరుసలో నిలవడం జరిగింది. కానీ ఆమె ఎలాంటి సహాయం లేకుండా నడుస్తోందని పలువురు హెచ్ఎంలు, టీచర్లు చెబుతున్నారు. ఈమె అంగవైకల్యం సరిఫికెట్లు మెడికల్ బోర్డుకు పంపిస్తే వాస్తవాలు భయటపడే అవకాశం వుంది. ఈ విషయాలపై గత ఎడాది డిసెంబర్ 27న వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి అప్పటి డీఈవో (ప్రస్తుత కడప ఆర్జేడీ ఎం.వెంకటక్రిష్ణారెడ్డి) స్పందించి ఆ ఇద్దరు హెచ్ఎంలను సైన్స్ సెంటర్‌కు పిలిపించి అనంతపురం డీవైఈవోతో విచారణ చేయించారు. అప్పుడు బదిలీల ప్రక్రియ ఆగిపోవడంతో ఆ విచారణను అధికారులు నేటికి భయటకు పెట్టకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఆ ఇద్దరు హెచ్ఎంలు ప్రస్తుత బదిలీల్లో కూడా అక్రమంగా పాయింట్లు పొందడానికి ఒకరు ప్రిఫరెన్సియల్, మరొకరు ఓహెచ్ కింద దరఖాస్తు చేసుకుని సీనియార్టీ జాబితాలో ముందు వరుసలో ఉండట ంతో పలువురు హెచ్ఎంలు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అంతే కాకుండా తాజా బదిలీల్లో మొదట విడుదల చేసిన సీనియార్టీ జాబితాలో రాప్తాడు మండలం గాండ్లపర్తి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం జయరామిరెడ్డి (ఏపి హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు) 114వ స్థానంలో వున్నారు. కానీ ఈనెల 5వ తేదీ విడుదల చేసిన సీనియార్టీ జాబితాలో ఆ హెచ్ఎం 52వ స్థానంలోకి రావడం గమ నార్హం. ఈయన మొదటి జాబితాలో యూనియన్ పాయింట్లపై దర ఖాస్తు చేయకుం డా.. .ప్రస్తుతం యూనియన్ పాయింట్లతోనే దరఖాస్తు చేసినట్లు చూపించడం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఈయన గతంలో 2017లో కూడా యూనియన్ పాయి ంట్లను వినియోగించి గాండ్లపర్తి హైస్కూల్ హెచ్ఎంగా రావడం జరిగింది. తన ఐదేళ్ల కాలంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో అక్కడ హెచ్ ఎం పోస్టు కూడా పోయింది. ఈయన గత ఏడేళ్లుగా ఏపి హెడ్మా స్టర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ నప్రస్తుతం రెండే ళ్ల కాల పరిమితి ముగిసినప్పటికీ కూడా పాయింట్ల కోసమే అన్నట్టుగా జిల్లా అధ్యక్షుల స్థానంలోనే కొనసాగుతున్నారు. ఏపిహెచ్ఎంఏ ప్రతి రెండేళ్లలో నవంబర్ లేదా డిసెంబర్‌లో ఎన్నికలు నిర్వహిస్తుంది. కానీ గత డిసెంబర్ నుంచి నేటికి ఆరు నెలలు అవుతున్నప్పటికీ అసోసియేషన్‌కి సంబంధించి ఎలాంటి ఎన్నికలు నిర్వహిం చకుండా పదే పదే పాయింట్లు ఉపయోగించు కొని పట్టణ ప్రాంతానికి దగ్గరలోనే ఉండటానికి ప్రయత్నం చేస్తున్నట్లు పలువురు హెచ్ ఎంలు వాపోతున్నారు. అంతే కాకుండా కొంత మంది హెచ్ ఎంలు వారి స్పౌజ్ స్థానాలకు వెళ్ళకుండా పాయింట్ పట్టికలో ముందు ఉండటంతో వారికి అనుకూల మైన అనంతపురం దగ్గర స్థానాలకు వెళ్ళడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు హెచ్ఎంలు, టీచర్లు చర్చించుకుంటున్నారు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా పాయింట్ల కోసం అడ్డదారులు తొక్కుతున్న హెచ్ఎంలపై విచారణ చేసి అర్హులకు న్యాయం చేయాలని దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న పలువురు హెచ్ఎంలు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు స్పందిస్తారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

**విచారించి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం: డీఈవో ఎం.సాయిరామ్ :** బదిలీల్లో అక్రమంగా పాయింట్లు పొంది లబ్ది పొందాలని ప్రయత్నాలు చేస్తున్న హెచ్ఎంలపై విచారించి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం. విచారణలో తప్పు చేశారని తెలితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటాం.

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

డీఈవో ఎం.సాయిరామ్

## సోషల్ వెల్ఫేర్ నూతన డిడి ఎప్పుడొస్తారో..?

### - నేటి సాయంత్రంతో ముగియనున్న బదిలీ ఉత్తర్వుల గడువు - రిటెన్షన్ కోసం విజయవాడలో తిష్టవేసిన బదిలీ అయిన డిడి

అనంతపురం న్యూటౌన్, జూన్ 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ కొత్త డిడి వస్తారా..? లేదా.. అన్నది తీవ్ర ఉత్కంఠగా మారింది. బదిలీ ఉత్తర్వుల గడువు కూడా బుధవారం సాయంతంతో ముగియనుంది. ఇక్కడ నుంచి బదిలీ అయిన డిడి మాత్రం రిటెన్షన్ కోసం విజయవాడలో తిష్టవేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి వై.విశ్వమోహన్‌రెడ్డిని శ్రీకాకుళ: జిల్లాకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఒకటవ తేది ఉత్తర్వులు జారీ చేసింది. నూతన డిడిగా ఏలూరు జిల్లాలో పని చేస్తున్న మధుసూధన్‌రావును నియమించడం జరిగింది. అయితే అనంతపురం జిల్లా నుంచి బదిలీ అయిన డిడి మాత్రం వారం రోజులు అవుతున్నప్పటికీ రిలీవ్ కాకుండా ఇక్కడే కొ